

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 21 జనవరి 2026 పేజీలు 8


## నెలనెల మామూలతో సరి

అనుమతులు లేని మద్యం దుకాణాలు. అధిక ధరలకు అమ్మిన అడిగే నాథుడే కరువయ్యాడని విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లోని బెల్ట్ షాపులు పుట్టగొడుగు లాగా పుట్టి మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది. గ్రామాల్లోను మద్యపారం మూడుపూలు ఆరకాయ లుగా వర్ధిల్లుతుంది.

– ఉండవల్లి సూర్యన్యూస్



# విచ్చలవిడిగా మద్యం దుకాణాలు

ఒక బాటిల్ మీద 20 రూపాయల నుంచి 30 వరకు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసు ఎక్సైజ్ శాఖ అధికారులు నెల నెల మామూలు అప్పగించడం వల్ల ధైర్యంగా ఎవరొచ్చినా ఏమి చేయలేరని భరోసాతో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అనుమతులు పొందిన వైన్స్ దుకాణాల నుంచి తెచ్చుకొని స్టాకు నిలువపెట్టుకొని బెల్ట్ షాపుల వ్యాపారం సాగుతుంది. దీనికి తోడు చికెన్‌సెంటర్లు ఏర్పాటు ఏర్పాటు జరుగుతుంది. గ్రామాల్లోనూ 3 నుంచి 5 సెంటర్లు మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయి. రాత్రి వేళలో మహిళలు యువతులు బయటికి వెళ్లేందుకు బయందోళన చెందుతున్నారు. ప్రమాదాలు కూడా కొనసాగుతున్నాయి. గ్రామాల్లోను మద్యపారం మూడుపూలు ఆరకాయలుగా వర్ధిల్లుతుంది. మద్యంద్వారా ప్రభుత్వానికి పెరగాల్సిన ఆదాయం ఎక్సైజ్ పోలీస్ శాఖ జేబులోకి వెళుతుందని విమర్శలు ఉన్నాయి. నెలకు లక్షల్లో ప్రతి గ్రామం నుంచి మధ్యవర్తుల ద్వారా నేరుగా అధికారుల జేబులోకి వెళ్లడం వలన మద్యం వ్యాపారము ఆడిందట పాడింది పాట లాగా కొనసాగుతుంది.

మిగతా 2లో

## జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని

# విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవం ఈ నెల 25న ర్యాలీని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్ల ను చైతన్యం కలిగించడమే ఓటరు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె తెలిపారు. అయితే 25 న ఆదివారం సెలవు ఉండటంతో ఈ నెల 23 న అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జాతీయ ఓటరు దినోత్సవానికి ఒక థీమ్ ఇవ్వడం జరుగుతుందని ఈ సారి మై ఇండియా – మై ఓటు నినాదంతో అన్ని ప్రభుత్వ శాఖలు 25న ర్యాలీ లో పాల్గొని విజయ వంతం చేయాలని ఆమె ఆదేశించారు. అదే రోజు సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లను పిలిచి సన్మానం చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి 25న బహుమతులను అందజేయాలన్నారు.

**భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలి :** మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోత ల పథకంలో భాగంగా జిల్లాలో గుర్తించిన గ్రామాల్లో చేపట్టాల్సిన భూ సేకరణ ను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.

మిగతా 2లో

## గిరిజన బాలికల సంక్షేమంపై..

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

- మన్ననూర్ గిరిజన బాలికల వసతి గృహంలో సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో ని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతిగృహంలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను సమగ్రంగా అందుతున్నాయా లేవా అని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి చదువు, ఆరోగ్య పరిస్థితులు, భోజనం నాణ్యత, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం సమయానికి అందుతోందా, రోజువారి డిపార్ట్మెంట్ మె నూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదా అనే విషయాలను విద్యార్థినుల ద్వారా తెలుసుకున్నారు.

అనంతరం వంటగది, భోజనశాల, పడక గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటగదిలో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారం తయారు చేయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. హాజరు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్రమబద్ధంగా

మిగతా 2లో

## బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే..

# దూరం తగ్గుతుంది



- వంతెన నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి

**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో పర్యటించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి 123 కోట్లతో కృష్ణానదిపై జూరాల వద్ద నిర్మించనున్న బ్రిడ్జి దగ్గర గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించారు. కృష్ణా నదిపై నిర్మించనున్న బ్రిడ్జి పైసీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న

మిగతా 2లో

## చీరల పంపిణీ ప్రభుత్వ పథకం

- అయితే అర్ధరాత్రి పంచడమెందుకు
- కాంగ్రెస్‌కు మహిళలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** చీరల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ పథకమే అయితే అర్ధరాత్రి ఇంటింటికీ పంపిణీ చేయడం ఏమిటని నారాయ ణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పట్ట ణంలో సోమవారం అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు ఇంటిం టికి చీరలు పంపిణీ చేశారని అన్నారు. అర్ధరాత్రి చీరల పంపిణీ పై జిల్లా కలెక్టర్ విచా రణ జరపాలని కోరారు. అలాగే మహిళా సంఘాల సభ్యులను ప్రభుత్వ పథకాల అమలు పై బలవంతంగా సర్వే చేయిస్తూ వేధిస్తున్నా రని విమర్శించారు. దీనిపై కూడా కలెక్టర్ విచారణ జరిపి వేదిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మున్సిపాలిటీ ఎన్నికల్లో చీరలు తీసుకున్న మహిళలే కాంగ్రెస్ ను ఓడించి ఆపార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం అని అన్నారు.

## ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)



నిర్వహించాలని అధికారులకు సూచించారు. గిరిజన విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు లేదా లోపాలు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థినుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వసతి గృహ అధికారులు తదితరులు ఉన్నారు.

## విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల నష్టపరిహారాన్ని పెంచి ఇస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పటి దాకా సేకరించిన భూములకు సంబంధించి ఎంత మంది రైతులకు నష్టపరిహారం అందింది !.. ఇంకా ఎంత మందిని అందించాల్సి ఉంది!.. ఇంత వరకు సేకరించిన భూముల వివరాలు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాల గురించి ఆయా మండలాల తహసీల్దార్ల తో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. మిగిలిన భూ సేకరణను వెంటనే పూర్తిచేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఆయా మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీ ఆవిష్కరణ



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ జర్నలిస్టుల సంక్షేమం మరియు హక్కుల పోరాటంలో అగ్రగామిగా ఉన్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా శాఖ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం జిల్లా కలెక్టర్ విజేయేంద్ర బోయి ఆవిష్కరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జర్నలిస్టుల సేవలు అభినందనీయం - కలెక్టర్ : ఈ సందర్భంగా డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలోనూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ మీడియా వారధిలా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జర్నలిస్టుల క్రమశిక్షణతో కూడిన పనితీరును, వారి ఐక్యతను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కాటం నాగరాజు గౌడ్ గారు సతీష్ రెడ్డి (జిల్లా కార్యదర్శి), జిల్లేల రఘు (కోశాధికారి), మెహరాజ్ (ఉపాధ్యక్షుడు), విద్యా సాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా యూనియన్ పనిచేస్తుందని, కలెక్టర్ గారు తమ డైరీని ఆవిష్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- పెండింగ్ బిల్లులను త్వరితగతినా పూర్తి చేయాలి - విద్యుత్ సమస్యలు ఎక్కడున్నా పరిష్కరించాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ, హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను లబ్ధిదారులకు అందేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, అధికారులు ఎక్కడ అలసత్వం వహించరాదని సూచించారు, అదేవిధంగా విద్యుత్ సమస్యలు ఎక్కడ ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పున పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు, ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు, అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే కోరారు, ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్, ఎంపీడీవో వెంకట్ రాములు, హౌసింగ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## భద్రత నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ : రూరల్ ఎస్సై రాముడు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రోడ్డు భద్రతా నియమాలు అందరూ పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం అని నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అరయివ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లంపల్లి జెడ్పీ ఉన్నత స్కూల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రతకు సంబంధించిన వాల్ పోస్టర్లను రూరల్ ఎస్సై రాముడు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై రాముడు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్?బెల్ట్ వాడకపోవడం అని తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, మైనర్ వయస్సులో వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా మారి రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ సాయి తేజ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎచ్ సి సురేందర్, స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా మద్యం దుకాణాలు

(మొదటిపేజీ తరువాయి)

అల్లంపూర్ నియోజకవర్గం లోను మద్యం దందా జోరుగా నడుస్తుంది. మామూలు ఇవన్నీ దుకాణాలపై కేసులు బనాయించి ఇబ్బందుల పాలు చేసే పరిస్థితి కనబడుతుంది. గ్రామాల్లోని మద్యం దుకాణాలను పట్టించుకోకుండా కొందరి పైన నేరారూపణ చేయడం సమంజసం కాదని పలువురు దుకాణదారులు విమర్శిస్తున్నారు. పేద కుటుంబాలు మద్యం దుకాణాల్లో ఏర్పడడం వల్ల ఆ కుటుంబాలు మధ్య దుకాణంకి అలవాటు పడి ఇబ్బందుల పాలవుతున్నాయి. ఉదయం నుంచిసాయంత్రం దాకా పనిచేసే కూలీతోపాటు అదనంగా మద్యం బాటిల్ ఇవ్వడం వలన పని చేసే కూలీ బానిస అయిపోతున్నారు. దీనితో మద్యం వ్యాపారులు దుకాణదారులు అధికారులు బాగుపడుతున్నారు తప్ప సామాన్య కుటుంబాలకు సమస్యగా మిగిలిందని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోనూ దాబాల్లోనూ ముఖ్య సెంటర్ల యందు దుకాణాలను బందు చేయించాలని కోరుతున్నారు.

**నెలనెల మామూలతో సరి :** అనుమతులు లేని మద్యం దుకాణాలు. అధిక ధరలకు అమ్మిన అడిగే నాధుడే కరువయ్యాడని విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లోని బెల్ట్ షాపులు పుట్టగొడుగు లాగా పుట్టి మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది. ఒక బాటిల్ మీద 20 రూపాయల నుంచి 30 వరకు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసు ఎక్సైజ్ శాఖ అధికారులు నెల నెల మామూలు అప్పగించడం వల్ల ధైర్యంగా ఎవరొచ్చినా ఏమి చేయలేరని భరోసాతో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అనుమతులు పొందిన వైన్స్ దుకాణాల నుంచి తెచ్చుకొని స్టాకు నిలువపెట్టుకొని బెల్ట్ షాపుల వ్యాపారం సాగుతుంది. దీనికి తోడు చికెన్ సెంటర్లు ఏర్పాటు ఏర్పాటు జరుగుతుంది. గ్రామాల్లోను మద్యపారంమూడు పూలు ఆరకాయలుగా వర్ధిల్లుతుంది. గ్రామాల్లోనూ 3 నుంచి 5 సెంటర్లు మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయి. రాత్రి వేళలో మహిళలు యువతులు బయటికి వెళ్లేందుకు బయందోళన చెందుతున్నారు. ప్రమాదాలు కూడా కొనసాగుతున్నాయి. మద్యం ద్వారా ప్రభుత్వానికి పెరగాల్సిన ఆదాయం ఎక్సైజ్ పోలీస్ శాఖ జేబులోకి వెళుతుందని విమర్శలు ఉన్నాయి. నెలకు లక్షల్లో ప్రతి గ్రామం నుంచి మధ్యవర్తుల ద్వారా నేరుగా అధికారుల జేబులోకి వెళ్లడం వలన మద్యం వ్యాపారము ఆడిందట పాడింది పాట లాగా కొనసాగుతుంది. అల్లంపూర్ నియోజకవర్గంలోను మద్యం దందా జోరుగా నడుస్తుంది. మామూలు ఇవన్నీ దుకాణాలపై కేసులు బనాయించి ఇబ్బందుల పాలు చేసే పరిస్థితి కనబడుతుంది. గ్రామాల్లోని మద్యం దుకాణాలను పట్టించుకోకుండా కొందరి పైన నేరారూపణ చేయడం సమంజసం కాదని పలువురు దుకాణదారులు విమర్శిస్తున్నారు. పేద కుటుంబాలు మద్యం దుకాణాల్లో ఏర్పడడం వల్ల ఆ కుటుంబాలు మధ్య దుకాణంకి అలవాటు పడి ఇబ్బందుల పాలవుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం దాకా పనిచేసే కూలీతోపాటు అదనంగా మద్యం బాటిల్ ఇవ్వడం వలన పని చేసే కూలీ బానిస అయిపోతున్నారు. దీనితో మద్యం వ్యాపారులు దుకాణదారులు అధికారులు బాగుపడుతున్నారు తప్ప సామాన్య కుటుంబాలకు సమస్యగా మిగిలిందని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోనూ దాబాల్లోనూ ముఖ్య సెంటర్ల యందు దుకాణాలను బందు చేయించి సామాన్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత. అధికారులపైనే ఉన్నది. న్యాయం చేయాల్సిన బాధ్యత. అధికారులపైనే ఉన్నది.

## దూరం తగ్గుతుంది

(మొదటిపేజీ తరువాయి)



చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వనపర్తి నుండి మంత్రాలయం ఎమ్మిగనూరు వెళ్లే ప్రయాణికులకు దాదాపు 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని మంత్రి తెలిపారు. వనపర్తి నుండి వయా కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, గద్వాల మీదుగా మంత్రాలయం వెళ్ళొచ్చని మంత్రి తెలియజేశారు. నాలుగులైన్‌ల రహదారి ఏర్పడిన తర్వాత ఆత్మకూరులో రవాణా రద్దీ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఆత్మకూరు, గద్వాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికుల కు చాలా సమయం పడుతుందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పావుగంట లోపే గద్వాల, ఆత్మకూరుకు చేరుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ వంతెనతో మక్తల్, దేవరకద్ర, వనపర్తి, గద్వాల నాలుగు నియోజకవర్గాలకు లాభం చేకూరుతుందన్నారు. విద్యావ్యాపారాలకు చాలాలాభం జరుగుతుంద న్నారు. నెలన్నరలో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇక్కడ వంతెన వస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. మక్తల్, గద్వాల, దేవరకద్ర, వనపర్తి శాసనసభ్యుల తరపున సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆత్మకూరు జూరాల వద్ద కృష్ణా నది వద్దకు రావడం తో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కొత్తగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని తెలిసి ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి గారిని కలిసిన ప్రతీ ఒక్కరూ సంతోషం తో ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇన్ని ఏండ్లలో వంతెన గురించి ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు కల సాకారం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఏపీవో శ్రీరామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, తులసి రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేయాలి

### - మునిసిపల్ ఎన్నికల ఇన్చార్జ్ శ్రీనివాసులు



**ఆత్మకూరు/ సూర్యన్యూస్:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆత్మకూరు మున్సిపల్‌లో బిజెపి జెండా ఎగరవేయాలని ఎన్నికల మున్సిపల్ ఇంచార్జ్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ కార్యాలయంలో ఏర్పటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన ఇంచార్జ్ గిరమోని శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికలలో ఈసారి భారతీయ జనతాపార్టీ జెండా ఎగరవేయాలని ఆ దిశగా అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు చేసి గెలుపు దిశగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిగా పనిచేయాలని కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులకు దిశానిర్దేశం చేసారు గతంలో ఆత్మకూర్‌లో కొద్దిలో చేజార్చుకున్నామని గుర్తు చేసారు. ఆత్మకూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, మున్సిపల్ అధ్యక్షులు మండ్ల సురేష్, జిల్లా నాయకులు ఆంజనేయులు, కె ఆనంద్, బోరెల్లి రాము, మున్సిపల్ మాజీ అధ్యక్షులు టి వెంకటేష్, శివశంకర్, టివిజయ్, ప్రధానకార్యదర్శులు పుల్లరి రమేష్, చంద్రశేఖర్, ఎంఏ సమ్మద్, నరసింహ, చిన్న, అంజి, బాలు, ఆనంద్, రవి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎంఐఎం పోటీ




**ఆత్మకూరు /సూర్య న్యూస్:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎంఐఎం పార్టీ నుండి పోటీలోకి దిగుతుందని, ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంటులో బడుగు బలహీన వర్గాల మైనార్టీల సమస్యలపై నిరంతరం దళమెత్తి గల మధ్య నాయకుడుగా ఉన్నారని వారు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఎన్నికలను ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిరంజన్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, ఏఐఎంఐఏం పార్టీకి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి గడువు పొడిగింపు : ప్రిన్సిపాల్ అకుల్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ, 6వ తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును ఈ నెల 25వ తేదీ వరకు పెంచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ స్పష్టం చేశారు. పేద, మండల, పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ అవకాశం అందాలనే ఉద్దేశంతోనే గడువు పొడిగించిందని తెలిపారు. పేద విద్యార్థులు ఎవరు కూడా వెనుకబడకూడదు. పిల్లల భవిష్యత్తుకు ఇది బలమైన పునాది అని ప్రిన్సిపాల్ అకుల్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని, తమ పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించి ఉత్తమ విద్య, క్రమశిక్షణ, వసతి సౌకర్యాలతో కూడిన చదువు అందించాలన్నారు. గడువు ముగిసేలోపు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఓడిన ప్రజాసేవ మరువను : జిల్లా కలెక్టర్‌ని కలిసిన ప్రశాంతి



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ప్రశాంతి ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నిజాయితీగా మద్యం డబ్బు లేని ఎన్నికలే లక్ష్యంగా కనీసం గ్రామపంచాయతీ లేని గ్రామ అభివృద్ధి ధ్యేయముగా ఎన్నికలలో పోటీ చేసి ఓడినప్పటికి ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఇటీవలే జిల్లా కలెక్టర్‌ని కలిసి గ్రామ సమస్యలు తెలియజేసి పరిష్కరించాలని కోరింది అలాగే గ్రామములోని పాఠశాలకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలకు పెయింట్స్ వేయడానికి తనవంతు సాయముగా 50000 రూపాయలు విరాళముగా ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అని తన సొంతంగా డబ్బులు ఇవ్వడం జరిగింది, అలాగే గ్రామములో అర్హత ఉన్న వికలాంగులకు ఒంటరి మహిళలకు ఆసరా, వికలాంగుల పింఛను ఇపించించగలరని త్వరలో అధికారులను కలిసి విన్నవిస్తాను అని తెలియజేసింది.

# ఆరోగ్య మహిళా ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం

### - 59 మందికి గర్భస్థ సమస్యలు,131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు

### - ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రత్యేక ఆరోగ్య, వైద్య శిబిరం విజయవంత మైనట్లు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు .ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా వారి సాధారణ ఆరోగ్యం, గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వైద్య బృందం ఈరోజు వచ్చిన 190 మంది మహిళలకు ప్రత్యేకంగా పలు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు.59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి ప్రత్యేకంగా మూత్ర రక్త పరీక్షల తో పాటు అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయపు క్యాన్సర్, మూత్ర,రక్త పరీక్షలు నిర్వహించారు. చికిత్సతో పాటు అందుబాటులోని మందులు ఆస్పత్రిలో ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శృతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ కావ్య డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మని, డాక్టర్ శిరీష వారిని పరీక్షించి పలు సూచనలు, చికిత్సలు అందించారు. ప్రతి గర్భిణీ సుఖ ప్రసావం పొందే విధంగా చర్యలు తీసుకున్నారు.గర్భస్థ సమయంలో ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఆరోగ్య జీవితం ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని సూచించారు.పురిటి నొప్పులు వచ్చినప్పుడు, ఫిట్స్, బిపి, ఇతర ఆరోగ్య అత్యవసర సమయంలో రవాణాకు గర్భిణీలు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు ఉచితంగా వినియోగించుకోవాలని ప్రత్యేకంగా సూచించారు. ప్రతి గర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, లలిత,రజిత,పద్మ, చిన్న చిన్నమ్మ, సుబేదా, పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, సుజాత, అనితా, జ్యోతి, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తో కలిసి చెంచు పెంటలలో అభివృద్ధి కోసం రాష్ట్ర గవర్నర్ విడుదలచేసిన నిధులతో ప్రారంభించిన పనులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చెంచుపెంటల్లో ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పని పూర్తి కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి కాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో పనుల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చెంచుపెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం, కల్పించాలన్నారు.ఆయా చెంచుపెంటల్లో త్రాగునీటి వసతిని పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా మంచినీటి బావులను వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెంచులకు స్కిల్ డెవలప్మెంట్పై శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వృత్తి నైపుణ్య అభివృద్ధి చిందేల ఆర్థికంగా బలపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పనులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చెప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్, మిషన్ భగీరథ ఈ ఈ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో వైభవంగా గోవృషభ కళ్యాణం

### - అమ్మవారికి అభిషేకాలు, నవగ్రహ హోమం, పల్లకి సేవ







**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు మంగళవారం దేవాలయంలో గోవు,వృషభ కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేద అర్చకులు, ప్రవీణా చార్యులు,గోపాలాచార్యులు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన మిడిదొడ్డి పాండురంగయ్య, వరలక్ష్మి దంపతులచే గోవృషభ కళ్యాణాన్ని వేదమంత్ర చరణాల మధ్యనిర్వహించారు. సర్వ దేవత రూపం గోవు అని, గోవృషభ కళ్యాణం చేయడంతో పాడిపంటలు, భోగభాగ్యాలు, అష్టాఐశ్వర్యాలు, సర్వ కార్యసిద్ధి ప్రాప్తిలభిస్తుందని అన్నారు. కళ్యాణంలో పాల్గొన్న, చూచిన విశేష పుణ్య ఫలితం భక్తులకు దక్కుతుందని అన్నారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గణపతి పూజ,నవగ్రహ పూజలతో పాటు ప్రత్యేకంగా నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. జన్మనిత్యా, గోచారరీత్యా గ్రహాలు శాంతించి విశేష ఫలితం పొందుటకు నవగ్రహ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జ్ఞానసరస్వతి పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన, లింగాష్టకం భక్తులు సామూహికంగా పఠనం చేశారు. ఆలయ ఆవరణలో అమ్మవారికి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం సామూహికంగా పంపిణీ చేశారు. శ్రీశైలం వెళ్తున్న శివదీక్షస్వాములకు ప్రత్యేకంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బుధవారం నాడు గాయత్రి హోమం,వివిధ పాఠశాలల విద్యార్థులచే అమ్మవారికి సామూహిక అభిషేకాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాస కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధానకార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, బాలస్వామి, మిడిదొడ్డి శివశంకర్, లగిశెట్టి వరలక్ష్మి,సోమశిల శారదమ్మ, రవికుమార్, భూపాల్ రెడ్డి, అలంపల్లి శివకుమార్, జటప్రోలు నవీన్ కుమార్, వివిధ ప్రాంతాల నుండి వచ్చినా భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల్లో జిల్లా తనిఖీ బృందం ఆకస్మిక తనిఖీలు



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలోని పెనిమిళ్ళ ప్రాథమిక పాఠశాల, లత్తిపూర్ ప్రాథమిక పాఠశాలలను, అలాగే అచ్చంపేట మండలం లోని నడింపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా తనిఖీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రికార్డులు, రిజిస్టర్లు, మౌళిక వసతులు, బోధన–అభ్యసన ప్రక్రియలు, బోధనోపకరణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన పథకం, సహ పాఠ్య కార్యక్రమాలు, ఎఫ్.ఎల్.ఎన్, ఎఫ్.ఎల్.ఎస్ కార్యక్రమాల అమలు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి దిశగా పలు సూచనలు చేసిన జిల్లా తనిఖీ అధికారి కేతావత్ బిచ్య నాయక్, సభ్యులు గాజుల వెంకటేష్, నారుమొళ్ళ రవిందర్లు మాట్లాడుతూ విద్యార్థులందరూ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ధారాళంగా చదివేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నైపుణ్యంగా చేయగలిగేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యా యులు సామ్య నాయక్, కేశవ రావు, సునిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మంజుల శ్రీశైలంకు ఘనంగా సన్మానించిన తాపీ కార్మికులు



**పెద్దమందడి సూర్యన్యూస్:** పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మంజుల శ్రీశైలంకి భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి జి బాబు సాగర్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏం తిక్కన్న సీఐటీయూ జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కే మల్లయ్య సహాయ కార్యదర్శి కే ఆంజనేయులు, కోశాధికారి ఎం శివకుమార్ ఈ ఆంజనేయులు స్వామి రాజు బాలయ్య పి రాములు కే రాజు టి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాపి చేసి నేత కార్మికులను ఆదుకోవాలి

## - సహకార భారతీ జాతీయ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** చేనేత కార్మికులకు ఒక లక్ష ఋణ మాపి చేస్తామని ప్రభుత్వం ప్రకటించి 16 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు చేయలేదని వెంటనే రుణ మాఫీ చేసి ఆదుకోవాలని సహకార భారతీ జాతీయ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి,రాష్ట్ర కన్వీనర్ కంచే శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.చెప్పిన ఋణ మాఫీ మాఫీ కాక బ్యాంకర్స్ నుండి వత్తిడి ఎక్కువై చేనేత కార్మికుల పరిస్థితి అగమ్య గొచరంగా తయారు అయ్యిం దని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార భారతి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ కెంచే శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా పర్యట నలో భాగంగా నారాయణపేట మండలం జాజాపూర్, నారాయణపేట పట్టణంలో చేనేత కార్మికుల కుటుంబా లను కలిసి వారి జీవన విధానం తెలుసుకొన్నారు..చేనేత కార్మికుల పరిస్థితి కడుదాయనీయంగా ఉందని వారు తెలిపారు. ప్రభుత్వాలు వారికీ అండగా ఉండాలని తెలిపారు.చేనేత కార్మికుల రుణాలు వెంటనే మాపి చేసి మళ్ళీ ప్రతి చేనేత కార్మికుడికి రెండు లక్షల వర కు సబ్సిడీ రుణాలు మంజూ రు చేయాలనీ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సహకార భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగి ళ్ళ కుమారస్వామి. సాందిప ని సమాఖ్య అధ్యక్షులు ఉదయభాను జాజాపూర్ మాజీ సర్పంచ్ కిష్టప్ప,రాధాకృష్ణ, భాస్కరరెడ్డి,సహకార భారతి జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కొల్లం పల్లి తమ్మలి చంద్రశే ఖర్, ఉట్కూరు హన్మంతు, అబంగాపూర్ నర్సిములు బలవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి – ప్రభుత్వ పథకాలకు ఇదే ఆధారం

## - దేవదారికుంట సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని దేవదారి కుంట సర్పంచి మునవత్ మంగమ్మ రతన్ సింగ్,ఏఈఓ మంజుల కోరారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్డు ఉంటేనే కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్, పంటల బీమా వంటి ప్రభుత్వ పథకాలు వర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉప్పునుంతల మండలం దేవదారికుంట తాండ గ్రామపంచాయతీ పరిధిలో, గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్ ఆధ్వర్యంలో, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ రిజిస్ట్రీ ద్వారా రైతులకు ఆధార్ తరహా ప్రత్యేక గుర్తింపు కార్డు జారీ చేయనుండగా, రైతుల భూమి వివరాలు, ఆధార్ నంబరు, ఇతర వ్యక్తిగత వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేస్తారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులకే కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉండటంతో అర్హులైన రైతులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్. మంగమ్మ చంద్రు, వార్డు మెంబర్లు ఎం. సాలి, కె. బుజ్జి, ఆర్. లక్ష్మీ, ఈ. బాల్ రాం, గ్రామ కార్యదర్శి చందర్, ఆశ వర్కర్ ఫరేంగన్, నాయకులు రతన్ సింగ్, చంద్రు, రైతులు ఎం. మూన్య, ఎం. రాజు, మోహన్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉడిమిళ్ళ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు టెస్ట్ బుక్కుల పంపిణీ



**పదర. సూర్యన్యూస్.** పదర మండల పరిధిలోని ఉడిమిళ్ళ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు అప్పి ల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గోళ్ళ రమేష్. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు 18 మంది పదవ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయలు విలువగల టెస్ట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మమ్మ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గో ళ్ళ రమేష్ మాట్లాడుతూ విద్య మాత్రమే ఏదైనా ఒక జాతిని గాని కులానికి సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్తుందని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తమ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలైన ఆదివాసి చెంచుపెంటల లో ఉన్న పిల్లలకు విద్య. వైద్యం కోసం సేవ చేయడానికి తమ సంస్థ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తను పుట్టిన ప్రాంతానికి ఎంతో కొంత సేవ చేయాలని సమాజంలో ఇలాంటి స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అప్పిల్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రేరణ పొంది ఉ డిమిళ్ళ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మర్రిపల్లి లింగయ్య సంస్థకు ప్రతినెల 5 వందల రూపాయలు తాను పదవివిరమణ పొందే వరకు విరాళంగా ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు శోభ. డాక్టర్ కృష్ణయ్య. సమన్వయకర్త ఎనుపోతుల వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్. సోషల్ మీడియా ఇన్చార్జి శివ. విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తుల్జాపూర్‌లో పూజలు నిర్వహించిన సర్పంచ్

**కోయిలకొండ సూర్యన్యూస్:** మహారాష్ట్రలో ఉన్న తుల్జా భవానికి ఉబ్బడి తండా గ్రామస్తులతో కలిసి సర్పంచ్ హరి సింగ్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి నారాయణపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పూజలు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి రావాలని తుల్జాభవానిని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా గొర్రె పొట్టేళ్లతో కందురూ చేసి మొక్కు చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, శంకర్



నాయక్, రవి నాయక్ ,హనుమంతు, నార్య నాయక్,పాండు నాయక్ ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో కలిసికట్టుగా కమలం జెండా ఎగరవేయాలి

## - బిజెపి శ్రేణులకు రాష్ట్ర నేత నామాజీ పిలుపు




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలలో అందరూ కలిసి కట్టుగా పని చేసి నారాయణపేట మున్సిపాలిటీ పై కమలం జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్య యాదవ్ గెస్ట్ హౌస్ లో జరిగిన పుర ఎన్ని కల సన్నాహక సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా నాగురావు నామాజీ పాల్గొని మాట్లాడు తూ పురపాలక సంఘం ఎన్నికల్లో కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి భార తీయ జనతా పార్టీ జెండా ఎగుర వేయాలని అన్నారు.టికెట్ ఎవరికి వచ్చిన మిగతా వారంతా తామే అభ్యర్థులమని బావించి బిజెపి గెలుపు కోసం పట్టుదలతో కృషి చేయాలని కోరారు.అభ్య ర్థులను వార్డు మెంబర్లుగా మున్సిపల్ చైర్మన్ గెలిపిస్తే అభివృద్ధికి అడుగులు వేసినట్టు ఉంటుం దని అన్నారు.ప్రజలు చాలా శ్రద్ధగా ప్రధాని నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షింపబడి ఓటు వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని అన్నా రు.అందరూ కలిసి పనిచేసే వారి వారి ఆశీర్వాదాలు తీసుకొని పురపాలక సంఘ సభ్యులుగా చైర్మన్ గెలిచి రావాలని పిలుపు నిచ్చారు. గతంలో జరిగిన కొన్ని పొరపాట్లు ఈ ఎన్నికల్లో జరగ కుండా చూడాలని అన్నారు. ప్రతి వార్డులో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రధాని ఎంపీ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నిధులను మీ మీ వార్డులలో వరదలుగా పారి అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమావేశంలో పురపాలక సంఘాల ఇంఛార్జి కొత్త కాపు రతన్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ ,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ ఎస్సీ,ఎస్టీ స్టడీ సర్కిల్‌లో ఇచ్చే ఉచిత శిక్షణ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ కు సంబంధిం చిన కర పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ద్వారా 5 నెలల పాటు గ్రూప్ - 1, 2, 3, 4 తో పాటు బ్యాంకింగ్,ఎస్ ఎస్ సీ, ఆరచవతీతీచర్ బీ తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 30 వ తేదీ లోపు www.tsstudycircle.co.in వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెల 8న అర్హత పరీక్ష ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు భోజన,హాస్టల్ సదుపాయం ఉంటుందన్నారు. శిక్షణ కాలం 150 రోజులలో 600 సెషన్లు, 900 గంటల నాణ్యమైన తరగతుల బోధన ఉంటుందని, 2500 స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్ అందించడం జరుగుతుందన్నారు. కాగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు గత రెండు సంవత్సరాలలో 2023-24లో 42 ఉద్యోగాలు, 2024-25 లో 52 ఉద్యోగాలు సాధించారు. పూర్తివివరాలకు: 8977340006, 8309657774, సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డి.పి.ఆర్.ఓ.రషీద్, డి వై ఎస్ ఓ వెంకటేశ్ శెట్టి, సి.పి.ఓ.స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆంజనేయ విగ్రహంకు పూజలు : సర్పంచ్ బి వెన్నెల శేఖర్





**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలపరిదిలోని గడ్డంపల్లిలో మంగళవారం పురాతన కాలంనాటి హునుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చెట్ల పొదలో పడి ఉన్న విగ్రహాని వెలికి తీశారు, ఆలయం నిర్మించాలని తలపిస్తున్నారు, సర్పంచి బి.వెన్నెల శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ నిర్వహణకు మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో పలు భవనాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. యూనివర్శిటీలో ఫార్మసీ కళాశాల భవనం,స్పోర్ట్స్ కాంప్లెక్స్,పిజికల్ ఎడ్యుకేషన్,గెస్ట్ హౌజ్ భవనాలను మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ,భూత్పూర్,దేవరకద్ర మున్సిపాలిటీ ల ఎన్నికల కౌంటింగ్ కు కౌంటింగ్ హాల్‌లు, స్ట్రాంగ్ రూంల ఏర్పాటు,డిస్ట్రిబ్యూషన్,శ్రీ అండ్ రిసెప్షన్ సెంటర్‌ల ఏర్పాటుకు కలెక్టర్ ఈ భవనాలను పరిశీలించి అధికారులతో చర్చించారు. కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యంకొండ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసివిజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షించారు బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లు పై వివరించారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నందున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం, శని, ఆదివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని,అందుకు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన,దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండేటట్టు చూడాలని అన్నారు. మత్స్యశాఖ అధికారులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియమించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనం ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండ పైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి.,దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.బస్సుల పార్కింగ్ కు,ట్రాఫిక్ నియంత్రణ కు ఆర్.టి.సి,పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు.త్రాగు నీరు,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రతకు కావలసిన సిబ్బందిని నియమించాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణకు, పంచాయతీ ఎం.పి.ఓ.లు,పంచాయతీ సిబ్బంది తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డి.పి.ఓ తెలిపారు.. దుకాణాల యజమానులు షాపులు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు. చేయాలని,షాప్‌ల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలన నాణ్యత ను పరిశీలించాలని ఆదేశించారు. కొండ పై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు తమ శాఖ తరపున సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తించాలని సూచించారు. అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, దొంగతనాలు జరుగకుండా గట్టి నిఘా ఉంచుతామని అన్నారు. ఈ జాతర సందర్భంగా 702 పోలీసు సిబ్బందిని 5 సెక్టార్లలో, రెండు షిఫ్టులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల కొరకు 100 సి.సి.టి. వి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మన్యంకొండ ఆలయ ఈ. ఓ శ్రీనివాస రాజు ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహా రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొల్లాపూర్‌లో జాతీయ సేవా పథకం కార్యక్రమం



**పెద్దకొత్తపల్లి /కొల్లాపూర్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటి నివారణ మార్గాలు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తల గురించి కూడా వివరించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుంది. విద్యార్థులు రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలి అని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోడ్డు భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

# సామాన్య కార్యకర్తను పిఎం, జాతీయ అధ్యక్షుడిని చేసే సత్తా ఒక్క బీజేపీదే

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్




**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** సామాన్య కార్యకర్తను ప్రధానిని కానీ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసే సత్తా దమ్ము ఒక్క బీజేపీకే దక్కిందని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.మంగళవారం జాతీయ బిజెపి అధ్యక్షుడుగా నితిన్‌నవీద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్య యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యక ర్తలు సంబరం జరుపుకుని మిఠాయిలు పంచారు. సత్యయాదవ్ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, కే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు ఇతరనాయకులకు మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లాడుతూ ఎప్పటికైనా ఇతర పార్టీలు కుటుంబ పార్టీలుగానే కోన సాగుతున్నాయని అన్నారు.కానీ ఒక్క బిజెపిలో మాత్రమే క్రమ శిక్షణతో పార్టీ కోసం పనిచేసిన సామాన్య కార్యకర్తను గుర్తించి సీఎం, పిఎం, పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసే క్రమశిక్షణ సాహసం, సత్తా ఒక్క బిజెపికి దక్కిందన్నారు. ఈ రోజు బిజెపి జాతీయ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నవీద్ కేవలం ఆయన వయస్సు 45 ఇళ్లనీ ఇంత చిన్న వయస్సులో ఆయనతో పాటు దేశవ్యాప్తంగా ఏ ఒక్క కార్యకర్త ఊహించి ఉండరని అన్నారు.కానీ క్రమ శిక్షణ పార్టీ సిద్ధాంతాలతో పని చేసే వారినీ పార్టీ గుర్తిస్తుందని అన్నారు.ప్రతి కార్యకర్త క్రమ శిక్షణ తో మెలిగి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.

## మృతి చెందిన రవికుమార్ నేత్రాలను దానశీ





**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న కొత్తలాబాదు గ్రామానికి చెందిన రవి కుమార్ యాదవ్ తాటికొండ దగ్గర రెండు బైకులు ఢీకొని యాక్సిడెంట్లో స్పాట్లో మరణించడం జరిగింది. గ్రామంలో ఒక మంచి యువకుని కోల్పోయామని గ్రామం మొత్తం విషాదంలో మునిగి ఉన్నప్పుడు రవికుమార్ యాదవ్ భార్య మాధవి చనిపోయిన తన భర్త నేత్రాలను రామయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంకు ఎల్వీ ప్రసాద్ నేత్రాలయం వారికి దానం చేసి మనసు చాటుకుంది.రవి లేకున్నా తన కళ్ళతో ఇంకొకరికి ఉపయోగపడి చూపుని అందించినందుకు తల్లిదండ్రులకు భార్యకు గ్రామస్తులందరూ ధన్యవాదాలు తెలిపారు .ఇలాగే ఎవరైనా స్పాట్ డెత్ జరిగినప్పుడు మునుముందు అవయవాలను దానం చేయుటకు మానవత్వం చాటుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



**వెల్దండ సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కార్నకంటి వెంకటయ్య. ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది. ఇంటిదగ్గర విశ్రాంతి పొందుతున్న. ఆయనను మంగళవారం. బి ఆరచవతీతీచస్ మాజీ మండల అధ్యక్షులు జోగయ్య కన్యాకుమారి పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట బి ఆరచవతీతీచస్ నాయకులు నిరంజన్. గోవర్ధన్ సింగ్. శేఖర్. లింగం. నారాయణరెడ్డి. గణేష్. పుష్పలత. సురేష్. శ్రీను. వెంకటయ్య. అరుణ్ .మల్లయ్య వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పూజారులు.







**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలం ఊరుకొండ పేట అభయాంజనేయ దేవాలయాన్ని మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి దర్శించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పూజారులు దత్తాత్రేయ, శ్రీనివాసులు, ప్రవీణ్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా హోమగుండం పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని, ప్రతి ఒక్కరూ దైవమార్గంలో నడవాలని ఎమ్మెల్యే సూచించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, యాట నరసింహ, భూపతిరెడ్డి, రమేష్ నాయక్, దున్న భాస్కర్, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య ప్రయోజనాలు పొందేందుకు స్వచ్ఛమైన నీరు తాగాలి

### - సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి






**లింగాల సూర్య న్యూస్:** ఆరోగ్యపరమైన ప్రయోజనాలు పొందడానికి స్వచ్ఛమైన నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలని సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి అన్నారు. బుధవారం అంబటిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధి కేంద్రం ను కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎంఈఓ బషీర్ అహ్మద్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీరు లేనిదే జీవకోటి మనుగడ లేదని అన్నారు. అపరిశుభ్రమైన నీటిని తాగడం వల్ల ప్రమాదకరమని అన్నారు. స్వచ్ఛమైన సురక్షితమైన నీరు తాగడం వల్ల మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని అభినందించారు. సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించాలని లక్ష్యంతో సామాజిక బాధ్యతతో పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందించడం జరిగింది అన్నారు. మంచినీరే మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. 140 మంది విద్యార్థులకు బాటిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బషీర్ అహ్మద్, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరమ్మ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటమ్మ,మాజీ సర్పంచ్ రవిశంకర్, జనార్ధన్,అచ్యుత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి:

### - మక్తల్ సీఐ రామ్ లాల్‌లి

**మాగనూరు సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోనీ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, పబ్లిక్ ప్రదేశాలలో వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, ఎం వి ఐదీప్తి, సర్పంచ్, ఉప సర్పంచ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

### - ట్రాన్స్కో ఎఈ అప్పలనాయుడు



**లింగాల,సూర్య న్యూస్:** విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాన్స్కో ఏఈ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం, ఎర్ర పెంట లోని వార్డులలో తిరిగుతూ రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్ పోల్స్‌లను పరిశీలించారు.సర్పంచు కాట్రాజు శ్రీశైలం గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఎఈ దృష్టికి తెచ్చారు. శ్రీరంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరంగాపురం ఎర్రపెంటలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ శ్రీశైలం కోరారు. శ్రీరంగాపురం గ్రామంలో 10 స్తంభాలు ఎర్రపెంటలో 13 స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సమస్య పరిష్కరించవచ్చునని సర్పంచ్ అన్నారు. ఈ సందర్భంగా ఎఈ అప్పలనాయుడు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న లూజు వైర్లను సరి చేయడంతో పాటు రోడ్డు వెంబడి నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా క్షేత్రస్థాయి ట్రాన్స్కో సిబ్బందితో కలిసి గ్రామాలలో పర్యటించి వినియోగదారులకు విద్యుత్ సేవలను మెరుగుపరచడం పై దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించడానికి చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా కిందికి వేలాడుతున్న స్తంభాలను తొలగించడం, ప్రజలకు అసౌకర్యంగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను మార్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కుటుంబంలో ఆందోళన



మదనాపురం సూర్య: మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన బుడగ జంగం కళ్లెం రాములు వయసు 52 సంవత్సరాలు తేదీ 12 -1-2026 నాడు ఉదయం 9 గంటలకు ఇంటి నుండి బయటికి వెళ్లి కొన్నూరు రైల్వే స్టేషన్ లో కర్నూలు వెళ్లే రైలు ఎక్కడ అని అక్కడ ఉన్న జనాలు చూశారని సమాచారం. కుటుంబ సభ్యులు బంధువులు అన్నిచోట్ల వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మదనాపురం పోలీస్ స్టేషన్ లో ఎస్సై జగదీశ్వర్ ను కలిసి తెలిపారు. ఎస్సై జగదీశ్వర్ కర్నూలు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనతో పాటు పరిసర ప్రాంతాల్లో గాలింపులు చేపడుతున్నారు. అదృశ్యమైన సమయంలో అతడు ఎరుపు కలలు స్వెటర్, బ్లూ లైన్ అద్ద పంచ ధరించి ఉన్నాడు ఎత్తు 6.2 సెంటీమీటర్లు రంగు గోధుమంగా ఉంటుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు ఎవరికైనా సమాచారం తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా కుటుంబ సభ్యులు కింది నెంబర్9014316360,9912036238 తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు నేరుగా మారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్కూల్ తండాలో అంగరంగ వైభవంగా తుల్జా భవాని వేడుకలు



పెద్దమందడి సూర్యన్యూస్: పెద్దమందడి మండల పరిధిలోని స్కూల్ తండాలో మంగళవారం రోజు ఘనంగా పండుగను నిర్వహించారు ప్రతి ఇంటి దగ్గర పోచమ్మ పండుగను తుల్జా భవాని అమ్మవారికి నైవేద్యం పెట్టి ఇంటి ఆడపడుచులు బంధువులు తాండవాసులు కలిసి వేడుకను జరుపుకుంటారు ముఖ్యంగా మంగళవారం సాయంత్రం ఇంటి ఆడపడుచులు బంధువులు అందరూ కలిసి నృత్యాలతో ఆలరిస్తారు తుల్జా భవాని అమ్మవారి పండుగను ఘనంగా తాండవాసులు జరుపుకుంటారని పాండవాసులు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



లింగాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ నేతృత్వంలోని మనం మన బాధ్యత ఆధ్వర్యంలో సభ్యులు మృతుడు కాట్రాజు నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్నారు. మంగళవారం అప్పాయిపల్లి గ్రామంలో మృతి చెందిన కాట్రాజు నరసింహ పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చుతూ 8వ వార్డు సభ్యురాలు పద్మ నరేష్, ఇన్నార్తి రాజు చేతుల మీదగా 25 కిలోల బియ్యం, 5వేల రూపాయలు అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో సురేందర్ రావు, డీలర్ మల్లేష్, నిరంజన్, 9వ వార్డు మెంబెర్ నరేష్,కాట్రాజు శ్రీశైలం, మొల్ల బాలయ్య, మామిళ్లపల్లి శ్రీనివాస్ రావు, యాదగిరి సలేశ్వరం, వేముల రాంచందర్, శశిధర్, బతికే బాలస్వామి, ప్రసాద్ చారి, జర్పుల శ్రీను, కొరుపాల హుస్సేన్, కొరుపాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత పై వ్యాసరచన పోటీలు



వెల్దండ సూర్యన్యూస్: మండల పరిధిలోని కొట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచనలో గెలుపొందిన ప్రథమ బహుమతి. అవంతిక. ద్వితీయ బహుమతి గౌతమ్. ఉపన్యాసాలలో ప్రథమ బహుమతి వర్షిత. విద్య బహుమతి. త్రివేణి లకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెన్నకేశవులు. సరిత. ప్రభావతి. దర్శ్య. జాంగిర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



లింగాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో మంగళవారం నరసింహ (69 ) చనిపోయిన విషయన్ని తెలుసుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ విజయ భర్త కృష్ణ శాసన సభ్యులు వంశీ కృష్ణ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందజేసి తన ఉదారత చాటుకున్నారు. మృతుడి ఇంటికి వెళ్లి చెంచు నరసింహ పార్థివదేహానికి పుష్పగుచ్ఛముంచి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కృష్ణ భరోసా ఇచ్చారు.వారి వెంట ఉపసర్పంచ్ బుసనామని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్,నాయకులు రామావత్ చందర్, చిరుత బాలరాజు,మార్కం పర్వతాలు, బేక్కం నరేష్,వార్డు మెంబెర్స్ రాజు,లక్ష్మణ్,మొగిలి మహేష్, రవీంద్రచారి, బళ్లారి రాము,పుట్ట ఉస్సేన్,దేవేందర్, పుట్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు సీఎం సహాయ హస్తం

## సాతాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్: మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ కద్దాల బాలేశ్వరమ్మ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు పంపిణీ చేశారు.సాతాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము మల్లేష్?కు రూ.25,000, చాకలి దేవమ్మకు రూ.28,000 మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరి పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ బాలేశ్వరమ్మ వెంటనే ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వివరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం మంజూరు చేయించడంతో బాధిత కుటుంబాలకు ఊరట లభించింది. చెక్కులు అందుకున్న బాధితులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు కు తమకు అండగా నిలిచిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకప్ నిర్వహణకై అవగాహన ర్యాలీ



వంగూరు సూర్యన్యూస్: మండలకేంద్రంలో క్రీడా జ్యోతితో సీఎంకప్ నిర్వహణకై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీ క్రీడా జ్యోతి వెలిగించి మొదటగాటిపిఎస్ నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మోహనా చారి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా కార్యక్రమములో గ్రామస్థాయి నుండి మండల జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయి ఎంపిక కాబడిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో గ్రామ కార్యదర్శుల ద్వారా ఎన్‌రోల్ చేసుకోవాలని తెలిపారు. ఇట్టి క్రీడాకార్యక్రమాల్లో భాగంగా మండల స్థాయిపోటీలు ఈనెల 23 నుండి 31 వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి పోటీలు వచ్చేనెల 03 వ తేది నుండి 07 వరకు జిల్లా స్థాయి పోటీలు 10వ తేదీ నుండి 14 వరకురాష్ట్ర స్థాయి పోటీలు 19వ తేదీనుండి 26 వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జవీచేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మచారి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శేఖర్ జిహెచం అరుణ ఎస్ఐ మహేష్ సర్పంచ్ యాదయ్య ఉపాధ్యాయులు పీఈటీలు వివిధ గ్రామాల కార్యదర్శులు క్రీడాభిమానులు యువకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో యువకుల వీరంగం

## ఆటో కారు డి సంఘటనలో చట్ట ప్రకారం కేసు నమోదు

## డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్



బిజినపల్లి సూర్య న్యూస్ : కారు ఆటో ఢీ కొని ఓ వ్యక్తి గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలోని వెలుగొండ గేటు సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది సంఘటనకు సంబంధించి సోమవారం రాత్రి మండలంలోని లట్టుపల్లి కి చెందిన కొందరు యువకులు పోలీస్ స్టేషన్లో వీరంగం సృష్టించారు ఈ సంఘటనలో పోలీస్ స్టేషన్లో గందరగోల పరిస్థితిని సృష్టించడంతో విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ కు సమాచారం ఇవ్వడంతో మంగళవారం ఉదయం బిజినపల్లి పోలీస్ స్టేషన్లో డీఎస్పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు బిజినపల్లి మిట్టెతాండ గ్రామం భీముని తండాకు చెందిన ఆటో డ్రైవర్ కిషన్ దేవుల బిజినపల్లిలో సెంట్రింగ్ చెక్కలు వేసుకొని గ్రామానికి వెళుతున్నారు ఈ క్రమంలో మహబూబ్నగర్ నుంచి జడ్చర్ల వస్తున్న ఆర్ అండ్ బి ఏ ఈ కారు టైరు పేలి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది దీంతో ఆటోలో ఉన్న డ్రైవర్ కు గాయాలు కావడంతో స్థానికులు నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు దీంతో లట్టుపల్లి గ్రామంలో క్రికెట్ ఆడుతున్న యువకులకు సమాచారం రావడంతో ఒక్కసారిగా యువకులు మొత్తం పోలీస్ స్టేషన్కు చేరుకొని కారు డ్రైవర్ను మాకు అప్పగించాలని పోలీస్ స్టేషన్లో వీరంగం సృష్టించారు కారు డ్రైవర్ మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఆటోకు ఢీకొట్టాడని పోలీస్ స్టేషన్లో గందరగోళం సృష్టించడంతో పోలీసులు కారు డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష కూడా నిర్వహించడంతో 0% వచ్చిందని అయినా యువకులు ఆగకుండా పోలీస్ స్టేషన్ పక్కన తన క్వార్టర్లో ఉన్న ఎస్సై గది పక్కన పూల కుండీలను పగలగొట్టడంతో శబ్దం విని ఎస్సై గదిలోపల నుండి హుటాహుటిన బయటికి రావడం జరిగిందని ఆ క్రమంలో కొద్దిసేపు పోలీసులకు యువకులకు వాగ్వివాదం చోటు చేసుకుందని తెలిపారు సంఘటనపై కేసు నమోదు చేశామని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ తెలిపారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత పై వ్యాసరచన పోటీలు



వంగూరు సూర్య న్యూస్ : మండలంలోని రంగాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహనాచారి ఎంపీడీవో బ్రహ్మాచారి జిహెచచవతీతీచం సుధారాణి సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఎస్ ఐ మహేష్ సర్పంచ్ క్యామ మల్లయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ. సూర్య న్యూస్ : మండల పరిధిలోని పోతేపల్లి. గ్రామానికి చెందిన అల్లాజీగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు మంగళవారం విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కొండల్ యాదవ్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట. ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్ వార్డు సభ్యులు. అశోక్ కుమార్. వావిళ్ళ కొండలు. శివ. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన చౌడేశ్వరి జాతర

### - అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో కొలువైన శ్రీశ్రీ చౌడేశ్వరిదేవి అమ్మ వారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి గ్రామదేవత గా భక్తుల పాలిట కొంగు బంగారమై ప్రతి ఏటా జరిగే జాతరకు వేలాది మందితో అంగరంగ వైభవంగా జరిగే జాతరగా చౌడేశ్వరిదేవి జాతర అని అంటారు,చుట్టుపక్కల మండలాల వారే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల వారు భారీగా తరలి వస్తారు. మూడు రోజుల పాటు జాతర మండల కేంద్రం పండగ వాతావరణం ఏర్పడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి. నాయకులు కర్రె స్వామి పార్వతి శ్యామలమన్యం.ఎల్లా రెడ్డి ఎల్లయ్య .వేణు .శంకర్ నాయుడు .రాజశేఖర్. సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్. పబ్బ శేఖర్ గౌడ్. గోనెల సహదేవుడు.సాయి రెడ్డి .గోవర్ధన్ రెడ్డి. యాదగిరి గౌడ్ .భారతి.జ్యోతి. సంతోష్. రాముడు. పవన్. అఖిల్.రమేష్ పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు

### - రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్




**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో గత 3 రోజులుగా కొనసాగు తున్న 35వ సబ్ జూనియర్ ఖో – ఖో క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఓబెదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు రోజుల పాటు ఎంతో అట్టహాసంగా కొనసాగాయని ఆయన తెలిపారు. క్రీడా పోటిలలో గెలుపు ఓటమి సహజం అన్నారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని, మరోసారి గెలిచేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని ఆయన సూచించారు. అలాగే గెలిచిన వారు ముమ్ముందు జరిగే పోటీల్లోనూ ప్రతిభ చాటాలి అన్నారు. విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర స్పోర్ట్స్ ప్రెసిడెంట్, పాలమూరు స్పోర్ట్స్ ప్రెసిడెంట్ విలియమ్స్, డివైస్ ఓ వెంకటేష్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సిములు, తఖి, సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారి, మాజీ ఏ.ఎం.సి.డైరెక్టర్,రిటైర్డ్ పిఈటి ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి సీనియర్ పీడీలు నర్సిములు, రత్నయ్య బాలరాజు, సాయినాథ్, నరసింహ రెడ్డి, రవికుమార్, వెంకటేష్, రాజశేఖర్, మౌలాలి, వేణుగోపాల్, పర్వీన్, తిరుమలేష్ గణేష్, చక్ర వర్తి, హారిక దేవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి : సర్పంచ్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి

**వెల్దండ సూర్య న్యూస్ :** గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సుంకిరెడ్డి. కృష్ణారెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా విద్యుత్ ఎలచవతీతీచడి లైట్లు ఏర్పాటు చేయడం. త్రాగునీటి నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం .అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అవసరమైన చోట కొత్తవిద్యుత్ స్తంభాలు ఇతర అభివృద్ధి పనులు గాని ప్రణాళిక బద్ధంగా నా వంతుగా సహకారం అందిస్తూనే ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే ఎంపీసహకారాలతోమరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆర్డబ్ల్యూఎస్. ఏఈ. లలిత. అగ్రికల్చర్ ఏఈఓ ప్రసన్న. ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రెడ్డి. పంచా యతీ కార్యదర్శి హాజీ బాబా. వార్డుసభ్యులు. రమేష్. సాయి. తిరుపతయ్య. విజయ. శ్రీశైలం. కృష్ణమ్మ. ఆశ వర్కర్ భారతమ్మ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### - ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే
### - చౌడేశ్వరి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి మాట్లాడుతూ చౌడేశ్వరితల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. పట్టణంలో భక్తి ఆధ్యాత్మికత వివిధ భక్తి కళారూపాలు,తమ మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని ఎంతో భక్తితత్వాన్ని కలిగించాయని అన్నారు. 300 సంవత్సరాల క్రితమే పెబ్బేరు పట్టణానికి గుర్తింపు ఉందని గొప్ప చరిత్ర గల పట్టణం పెబ్బేరు పట్టణమేనని అన్నారు. తదనంతరం చౌడేశ్వరి ఆలయ అభివృద్ధి కోసం 5లక్షల రూపాయలు విరాళాన్ని ఆయన అందజేశారు.

**బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే :** వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్లలో నిర్వహించిన అంతర్రాష్ట్ర వృషభరాజ బండలాగుడి పోటీల కార్యక్రమంలో పాల్గొని మంగళవారం మొదటి పోటీని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో వృషభరాజ బండలాగుడు పోటీలు ఎంతోఉత్సాహంగా కొనసాగుతాయని ప్రత్యేక శ్రద్ధతో వృషభ రాజుల పోషణ చేస్తున్నవారందరికీఆయన అభినందనలు తెలియజేశారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదినిరెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, రాములు యాదవ్, శ్రీరంగాపు రం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి నాగరాజు, జైపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# మద్దిమడుగులో సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం నాడు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన పనులను త్వరగా ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 28న ఎయిర్టెల్ సెల్ టవర్ ప్రారంభం. ముఖ్యమంత్రి పర్యటన తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకంటే ముందు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తిరుపతయ్య. తాసిల్దార్ సురేష్ బాబు. ఎంపీడీవో వెంకటయ్య. ఎంపీ ఓ హనుమంతు నాయక్. గ్రామ సర్పంచి ఉడతల అంజయ్య. ఉప సర్పంచ్ లక్ష్మయ్య. గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్. ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. తదితర అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన ప్రవేట్ పాఠశాల యజమాన్యం



**కోయిలకొండ సూర్య న్యూస్:** కోయిలకొండ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ మీనా జొద్దీన్‌ను మండల ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంశాలలతో ఘనంగా సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ఫలితాలు తీసుకోవచ్చే విధంగా కృషి చేయాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు నరేందర్. రామచందర్,రాజేశ్వర్, కనకయ్య, వెంకటయ్య,వెంకట్రామిరెడ్డి,లాలూ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757